www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక




# తెలంగాణ జిల్లాలు

సోమవారం 18, నవంబర్ 2024 | పేజీలు: 04






## మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు

# రూ.205 కోట్లు విడుదల

వరంగల్ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 17:

మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. ఎయిర్ పోర్ట్ కు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుకు కావాల్సిన భూసేకరణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి అవసరం ఉంది. అందులో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), నెవిగేషనల్ ఇన్ స్ట్రూమెంట్ ఇన్ స్టలేషన్ విభాగాల కోసం నిర్మాణాలు చేపట్టనున్నారు. డీపీఆర్ సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి మిగతా 2లో..





# మాయదారి మధుమేహం!

### ఈ అభాగ్యుని ప్రాణం నిలపరూ..

### నేతలు, దాతలు ముందుక వచ్చి సాటి మనిషికి సాయం చేయండి



జడ్చర్ల, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)-నవంబర్ 17:

నియోజకవర్గంలోని రాజాపూర్ మండలం ఇదిగానిపల్లిలో సిటీకేబుల్ ఆపరేటర్గా జీవనం సాగిస్తున్న రామని గణేష్/తోటకాడి గణేష్ తీవ్ర అస్వస్థతతో జిల్లా కేంద్రంలోని డాక్టర్ శ్యాముల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఇతను మధుమేహంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చాలా బీద వాడు సిటికేబుల్‌పై ఆధారపడి జీవిస్తున్నాడు. అతని తల్లి లక్ష్మమ్మ కూడా రెండేండ్ల క్రితమే మిగతా 2లో..



# మామునూర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు రూ.205కోట్లు విడుదల

(మొదటిపేజీ తరువాయి..)

లేఖఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి రోడ్లు భవనాల శాఖ లేఖ రాసింది. వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు కార్యరూపం దాల్చుతుంది. ఇప్పటికే సచివాలయంలో ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులతో మంత్రులు సమావేశమైన సంగతి విదితిమే. ఆ సమావేశం తర్వాత పనుల్లో కదిలిక ఏర్పడింది. జీఎంఆర్ నిబంధనల సడలింపుతో%ొ%శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్వహణ బాధ్యత తీసుకున్న జీఎంఆర్ విధించిన 150 కిలో మీటర్ల దూరంలోపల మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదన్న నిబంధన సడలించడంతో మామునూర్ ఎయిర్ పోర్ట్



నిర్మాణానికి అడ్డంకి తొలిగిపోయింది. అలాగే రాష్ట్రంలో కొత్త ఎయిర్ పోర్ట్ ల కోసం రోడ్లు



భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేస్తున్న కృషి ఫలిస్తోంది.





# లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సదాశివపేట-నవంబర్ 17:** సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం రాత్రి లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్ బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ సమ్మేళనాని నిర్వహించిన యాదవ సంఘం సోదరులను అభినందించారు. యాదవ సోదరులు పోతులతో చేయించిన నృత్యాలు అందరినీ అలరించాయి. యువకులు తీన్మార్ స్టెప్పులతో పోతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, మంబిగారి ఆంజనేయులు, నాగరాజు, నాసర్, అప్పి, అరుణ్, వాజిద్, గణేష్, షారుక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



# మాయదారి మధుమేహం!

(మొదటిపేజీ తరువాయి..)

అనారోగ్యంతో మృతి చెందింది. పెద్దగా ఆస్తిపాస్తులు లేని గణేష్ కు గ్రామంలో ఎకరా పట్టా,అరెకరం గైరాన్ భూమి మాత్రమే వుందని గ్రామస్తులు తెలిపారు.అతనికి తండ్రి వెంకటయ్య, భార్య మంజుల, ముగ్గురు చిన్నారులు జెషిక, జశ్వంత్,జైశాన్ ఇలా చిరుప్రాయుల తో ఎలాగోలా బ్రతికేస్తుంటే మాయదారి రోగంతో ఆ నిరుపేద కుటుంబం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గతనెలలో కూడా ఇదేవిధంగా అనారోగ్య సమస్య తలెత్తడంతో దాదాపు 2లక్షల రూపాయలు అప్పు తెచ్చి మరీ ఆస్పత్రి ఖర్చులు భరించి చికిత్స చేయించినట్లు కుటుంబీకులు తెలిపారు.దయగల వారెవరైనా పెద్ద మనసుతో తోచినంత సహాయం చేసి మా నాన్న గణేష్ని కాపాడాలని చిన్నపిల్లలు, బార్య ,తండ్రి వెంకటయ్యలు దాతలను,నేతలను, అధికారులను వేడుకుంటున్నారు. మీరంతా పెద్ద మనసుతో ఆదుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... స్పందించే ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ... గూగుల్ పే,ఫోన్ పే నెంబర్ 9603324182.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-నవంబర్17:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం ఆరో వార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీ పేద కుటుంబానికి చెందిన కిర్పాల్ సింగ్ దంపతుల కుమారుడి గుండె సర్జరీ నిమిత్తం చికిత్సకు డబ్బులు లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును టీజీ ఐఐసి చైర్ పర్సన్ గౌరవ శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ వార్డ్ కౌన్సిలర్ గుండు రవి లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి.**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన సన్మానం**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ నవంబర్ 17:

స్వతంత్ర సమరయోధుల మాదిరిగా





తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రయోజనాలను అందించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉందని, తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేశారు. ఓల్డ్ బోయిన్



పల్లిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కూకట్ పల్లి నియోజకవర్గ చైర్మన్ వాసు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ ల ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి లు హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అనేకమంది అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి, ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ ఎప్పటికీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణారావు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు. ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయి అమరులైన వారితోపాటు పోలీసు కేసులు నమోదైన వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, సయ్యద్ ఇజాజ్, మేకల హరినాథ్, పోచయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గుండు దయానంద్, రాంబాబు, జగన్ యాదవ్, కంటోన్మెంట్ ఇంచార్జి ప్రభుగుప్తా, రోజా, తదితరులు...

# భూముల పరిహారంనకు వచ్చిన అమౌంట్ ప్రత్యేక ఫండ్ ఎట్లయితది ?

**కంటోన్మెంట్ అభివృద్ధికి గతంలో కేసీఆర్ 100 కోట్లు ఫండ్ ఇచ్చారు.**

**టిపిటి చార్జీలతో పాటు ప్రత్యేక ఫండ్ మంజూరు చేయాలని డిమాండ్.**

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.ఎన్ శ్రీనివాస్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 17:

కంటోన్మెంట్ నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రత్యేక ఫండ్ తీసుకోవచ్చి, సంబరాలు చేసుకోవాలని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.ఎన్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కెసిఆర్ హయంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక ఫండ్ 100 కోట్ల రూపాయలను ఇచ్చారని, ప్రత్యేక ఫండ్ అంటే అలా ఉండాలని ఆయన మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తు చేశారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కంటోన్మెంటు బోర్డ్ కు సంబంధించిన 24.6 ఎకరాల భూమి ఇస్తే ప్రభుత్వం దానికి బదులుగా



303 కోట్లు ఇస్తే అది ప్రత్యేక ఫండ్ ఎట్లా అయితదని, ఎట్లా సంబరాలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆయన విమర్శించారు. టిపిటి చార్జీలు 46 కోట్ల రూపాయలు రావాలని, గతంలో మా కెసిఆర్ ప్రత్యేక ఫండ్ ఇచ్చినట్లు, రేవంత్ రెడ్డి సర్కార్ కూడా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి ప్రత్యేక ఫండ్ తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి ప్రత్యేకఫండ్ తీసుకువచ్చి సంబరాలు చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రోమన్ క్యాథలిక్ అత్యంత పవిత్రం

**ఎమ్మెల్యే శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 17:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరిలోని హోలీ ఫ్యామిలీ చర్చిలో నిర్వహించిన ది ఫస్ట్ హోలీ కమ్యూనియన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. రోమన్ క్యాథలిక్ లకు అత్యంత పవిత్రమైన ఈ ఫస్ట్ హోలీ కమ్యూనియన్ కార్యక్రమంలో దాదాపు 60 మంది పిల్లలు, పెద్దలకు దైవ ప్రసాదం ఇవ్వడం జరిగింది. సాధారణంగా పిల్లలు 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు వారికి ఈ ప్రక్రియ జరపడంతో పాటు సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హిస్ ఎమినెన్స్ రెవరెండ్ కార్డినల్ పూల ఆన్తోని, పారిస్ చర్చ్ ఇంచార్జ్ ఫాదర్ కోమారెడ్డి మర్రెడ్డి, కాథలిక్ అసోసియేష్ హైదరాబాద్ ప్రెసిడెంట్ జాన్ బాస్కో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మైనారిటీ సెల్ చైర్మన్ సామ్సన్, సూర్యకాంత్, మురళి ముదిరాజ్, ఆన్తోని జోసఫ్, రేమండ్ హర్వర్డ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవస్థానం ప్రారంభోత్సవంలో మహా యజ్ఞం నిర్వహించిన గ్రామస్తులు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 17



శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవస్థానం ప్రారంభోత్సవ భాగంలో ఆదివారం రోజు జ్యోతి నాయక్ తండ గ్రామస్తులు అందరూ కలిసి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శనివారం రోజు రాత్రి గ్రామ వీధుల గుండా ఊరేగింపు చేసి ప్రతి ఇంటి వద్ద స్వామివారికి కొబ్బరికాయలు పొట్టి స్వామివారి పాదాలను కడిగినారు రాత్రి మొత్తం స్వామివారిని వేద పండితుల వేదమంత్రాలతో గంగాజలములో ఉంచడం జరిగినది. అదేవిధంగా శనివారం రోజు ఉదయం గ్రామ ప్రజలందరూ శ్రీరామాంజనేయ హనుమాన్ దేవాలయం వద్ద గణపతి పూజ నిర్వహించడం జరిగినది. అనంతరము అయ్యప్ప స్వాములు మరియు హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదేవిధంగా సాయంత్రము గ్రామస్తులందరూ కలిసి నూతనంగా నిర్మించిన శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవస్థానం వద్ద 9 హోమ గుండాల వద్ద గ్రామస్తులు 50 జంటలు హోమం నిర్వహించడం జరిగినది. తదనంతరము స్వామివారిని గ్రామస్తులందరూ ప్రతి ఒక్క వ్యక్తి మూడు గుప్పెట్లతో స్వామి వారిపై బియ్యం పోయడం జరిగినది ఆ సమయంలో ఐదు మంది వేద పండితులతో వేదమంత్రాలతో పుష్పార్ధరణం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ్యోతి నాయకండ గ్రామస్తులందరూ మరియు భక్తులు రాయల గండి గ్రామస్తులు మరియు హనుమాన్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొనడం జరిగినది.

# మా నాన్న విగ్రహాన్ని బాగు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**-హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కూతురు ఉదయశ్రీ.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహా మరమ్మతులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బాగు చేయించాడని ఆయన కూతురు ఉదయశ్రీ హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి లో పేదల డాక్టర్ గా పేరొందిన డాక్టర్ బాలకృష్ణయ్య వైద్యుడితోపాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు. ఆయన విగ్రహాన్ని వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో గతంలో ఆవిష్కరించారు. గత కొన్నాళ్లుగా విగ్రహం పాక్షికంగా ధ్వంసం కావడంతో తిరిగి మరమ్మతులకు నోచుకోలేదు. వారం రోజుల క్రితం ఆయన శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆయన కుటుంబ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు సంకల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణయ్య కూతురు ఉదయశ్రీ ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫోన్ చేసి మా నాన్న విగ్రహ మరమ్మతులకు తోడ్పాటు అందించాలని ఫోన్ ద్వారా కోరడంతో ఆయన మహారాష్ట్ర ఎన్నికల నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ తప్పకుండా మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చి వెంటనే నేను నెరవేర్చాడని ఆమె సంతోషం వెలిబుచ్చారు. సాయిబాబా మందిరంలో బాలకృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించి శత జయంతి వేడుకలు జరిగిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు. అడిగిందే తడవుగా ఎమ్మెల్యే స్పం దించి ఆయన ఇక్కడ లేక పోయినా మునిసిపల్ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేయించి తగిన గౌరవం కల్పించారని ఆమె కొనియాడారు.



# మహబూబ్ సుబహాని దర్గాను త్వరలో పూర్తి చేస్తాం

**-విలేకరుల సమావేశంలో మైనారిటీ నాయకులు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి జిల్లా కేంద్రంలోని మహబూబ్ సుబహాని దర్గాను ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని మైనారిటీ నాయకులు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గాంధీ చౌక్ ప్రాంతంలో గల మహబూబ్ సుభాహని దర్గాను రోడ్ల విస్తరణ పేరిట ఎవరికి సమాచారం లేకుండా రాత్రికి రాత్రి తొలగించి ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 200 సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గాను తొలగించే ముందు మత పెద్దలను సంప్రదించకుండానే తొలగించి ఇప్పుడు వారే విమర్శలకు దిగడం తగదన్నారు. తొలగించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి నల్లచెరువు కట్టపై నిర్మించి పూర్వ వైభవం తెచ్చారని అన్నారు. గత నెలలో జరిగిన గార్మి ఉత్సవాలకు ఎమ్మెల్యే మెగా రెడ్డి మరిన్ని వసతులు కల్పించారని గుర్తు చేశారు. మారెమ్మ కుంటలో గల కబరస్తాన్ స్థలాన్ని టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేయాలని చూడడం తగదన్నారు. కబరస్తాన్ స్థలాన్ని సర్వే చేయించి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో అభివృద్ధి పరుస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.



# కారు ఢీకొని వ్యక్తి మృతి

గోవిందరావుపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి నవంబర్17: అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి బైక్ పై వెళ్తున్న ద్విచక్ర వాహనదారున్ని కారు ఢీకొనగా మృతి చెందిన ఘటన ఆదివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని పస్రా గ్రామానికి చెందిన మద్దారపు వెంకటేశ్వర్లు (55 ) హమాలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్య సమస్య వెంటాడుతుండడంతో మండల కేంద్రంలోని ఆస్పత్రిలో చూపించుకుందామని బైక్ పై బయలుదేరాడు. రోడ్డు దాటుతున్న క్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. వెంకటేశ్వర్లు తలకు, ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రుని స్థానికులు ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అతనికి భార్య దుర్గ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య దుర్గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# రవాణా శాఖ మంత్రి అవగాహన రహితంగా మాట్లాడం విడ్డూరం



**కంటోన్మెంట్ బోర్డు 24.6 ఎకరాల భూమిని ఇచ్చినందుకు 303 కోట్లు ఇచ్చారు**

**కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 17: ఎలివేటెడ్ కారిడార్‌ల కోసం అప్పగించిన కంటోన్మెంట్ భూముల పరిహారం విషయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అవగాహన రాహిత్యంతో విడ్డూరంగా ఉంది అని, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు విడుదల కాలేదన్నారు. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌ల కోసం కంటోన్మెంట్ బోర్డు 24.6 ఎకరాల భూమిని అప్పగించిందన్నారు. ఇందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం రూ.323 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండ్‌లో జమ చేయకుండా, అంతే విలువ కలిగిన పనుల కోసం కేటాయించాలని బోర్డు తరఫున కేంద్రాన్ని కోరామన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల విజ్ఞప్తుల మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూల స్పందించారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులతో కంటోన్మెంట్‌లో డ్రైనేజీ, నాలాల అభివృద్ధికి ముందుకొచ్చిందన్నారు. ఈ మేరకు కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. పరిహారం నిధులతో పనులు చేపడుతూ, అవి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అని చెప్పడం మంత్రి అవగాహన రాహిత్యం అన్నారు. ఈ నిధులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

# గ్రూప్-3 పరీక్షలకు పోలీసుల పటిష్ట భద్రత

**-జిల్లాలో 31 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**
**-పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 31 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షా కేంద్రాలకు పోలీసు శాఖ పటిష్ట భద్రత కల్పించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర పాఠశాల రాజపేట గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల బెస్ట్ గ్రామర్ హై స్కూల్ తదితర పరీక్షా కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్ కొత్తకోట సిఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.